కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
శుక్రవారం 01, సెప్టెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# హస్తం గూటికి తుమ్మల?

## హైద్రాబాద్‌లోని తుమ్మల ఇంట్లో రేవంత్ బృందం భేటీ!



### తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

- బీఆర్ఎస్‌కు దూరంగా ఉంటున్న మాజీ మంత్రి
- ఇటీవల అభ్యర్థుల జాబితాలో దక్కని స్థానం
- వందలాది కార్లతో యాత్ర చేపట్టిన తుమ్మల
- తుమ్మలను కలిసిన రేవంత్ రెడ్డి, మల్లు రవి, సుదర్శన్ రెడ్డి

2లో..



# వీఓఏలకు గుడ్‌న్యూస్

## వేతనాలు పెంచుతూ సీఎం నిర్ణయం

- సీఎం ఆదేశాలతో తక్షణమే జారీ అయిన జీ.వో
- యూనిఫాం కోసం నిధుల విడుదలకు.. రెన్యూవల్ విధాన సవరింపునకు అంగీకారం
- సీఎం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రక్షా బంధన్ కానుకగా, రాష్ట్రంలోని మహిళా సంఘాల సహాయకు(వీవోఏ) ల వేతనాలను పెంచాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. సిఎం కేసీఅర్ నిర్ణయం మేరకు వీరి వేత నాలు నెలకు మిగతా 2లో..

# అగ్ని వీర్ ర్యాలీకి సర్వం సిద్ధం: కలెక్టర్



షేక్ ఖలీల్ పాషా, కెరటం న్యూస్

అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, ఆర్మీ కల్నల్ కీట్స్ కె దాస్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్నివీర్ రిక్రూట్మెంట్ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ రాత పరీక్ష ఆన్లైన్ ద్వారా నిర్వహించగా 7397 మంది అభ్యర్థులు ఎంపికైనారని, వీరికి రెండో దశలో శారీరక, వైద్య పరీక్షలు సర్దార్ పటేల్ స్టేడియంలో శుక్రవారం నుండి జరుగు తాయన్నారు. ఆర్మీ అధికారులతో పాటు, మిగతా 2లో..

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి

- జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుతో కలిసి మధిరలో కలెక్టర్ వీపీ గౌతమ్ పర్యటన

2లో



# వీఓఏలకు గుడ్‌న్యూస్

(మొదటిపేజీ తరువాయి..)

రూ.8000 కు పెరిగాయి. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 17,608 మంది ఐకేపీ మహిళా సంఘాల సహాయకు(వీవోఏ) లకు లబ్ధి చేకూరనున్నది. సిఎం కేసీఆర్ గారి నిర్ణయం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసీఆర్ గారు మానవీయ కోణంలో వేతన పెంపు నిర్ణయం తీసుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. పెంచిన వేతనాలు సెప్టెంబర్ నెల నుంచి అమలులోకి వస్తాయని, వేతన పెంపు ద్వారా ఏడాదికి రూ.106 కోట్లు ప్రభుత్వ ఖజానా పై అదనపు భారం పడినప్పటికీ వారి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. తమ జీతాలు పెంచాలని, తమకు యూనిఫాం కోసం నిధులను అందించాలని, తమకు ప్రతి మూడునెల్లకోసారి అమలవుతున్న రెనివల్ విధానాన్ని సవరిస్తూ దాన్ని ఏడాదికి పెంచాలని, విజ్ఞప్తులను తక్షణమే పరిష్కరిస్తూ సిఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం కేసీఅర్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. తమకు జీవిత బీమా కూడా అమలు చేయాలనే మహిళా సంఘాల సహాయకుల విజ్ఞప్తిని సిఎం కేసీఆర్ గారు సానుకూలంగా స్పందించారని, తాము యూనిఫాం డ్రెస్ విధానాన్ని అనుసరిస్తామని, అందుకోసం నిధులు విడుదల చేయాలని మహిళా సంఘాల సహాయకుల అభ్యర్థన మేరకు ఏడాదికి రూ.2 కోట్లు నిధులను అందించాలని సిఎం కేసీఆర్ గారు నిర్ణయించినట్లు వెల్లడించారు. మహిళా సంఘాల సహాయకుల విధులకు సంబంధించి, ప్రతి మూడు నెల్లకు వో సారి చేసే రెనివల్ విధానాన్ని ఇకనుంచి ఏడాదికి చేసేలా సవరించాలని సిఎం నిర్ణయించారని చెప్పారు. సకల జనుల సంక్షేమమే విధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, రాఖీ పండుగ రోజున ఈ తీసుకున్న ఈ నిర్ణయ పట్ల వీఓఏల తరుపున రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్యమంత్రి కేసీఅర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్ని వీర్ ర్యాలీకి సర్వం సిద్ధం: కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి..)

రెవిన్యూ, మెడికల్, మునిసిపల్, విద్యుత్, రవాణా, ఫైర్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసి, పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ర్యాలీకి గ్రౌండ్ సిద్ధం చేసినట్లు, బ్యారికేడ్లు, లైటింగ్, రన్నింగ్ ట్రాక్ పనులు పూర్తి అయినట్లు ఆయన అన్నారు. త్రాగునీరు, టాయిలెట్ తదితర మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు, ఆర్మీ అధికారులు సూచించిన సదుపాయాలు, ఏర్పాట్లు అన్ని సమకూర్చినట్లు ఆయన తెలిపారు. అడ్మిట్ కార్డు లోనే ఎప్పుడు, ఎక్కడ, ఏ సమయానికి రిపోర్ట్ చేయాలో నిర్దేశించారని, అడ్మిట్ కార్డు ప్రింట్ తీసుకొని, దాని ప్రకారం కావాల్సిన సర్టిఫికెట్లతో ర్యాలీ కి హాజరుకావాలన్నారు. ఇతర జిల్లాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ నుండి అభ్యర్థులు ర్యాలీ ప్రాంగణానికి చేరుకునేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు అన్నారు. రిక్రూట్మెంట్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, మెరిట్ ప్రకారం చేపట్టబడుతుందని, అభ్యర్థులు మధ్యవర్తుల చేతిలో మోసపోవద్దని కలెక్టర్ తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థుల కోసం ఉచిత వసతి ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. అంబేద్కర్ భవన్ సూపరిండెంట్ హనుమంతరావు 9849689815, గిరిజన భవన్ ఏటీడీవో తిరుమలరావు 934644995 8, టిటిడిసి, గోపిలాల్ 9291482855 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా అగ్నిమాపక అధికారి సూర్యప్రకాష్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, వివిధ శాఖల అధికారులు, ఆర్మీ అధికారులు తదితరులు ఉన్నారు.



## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ గుత్తేదారులు, అధికారులను ఆదేశించారు. గు రువారం ఆయన పట్టణంలో నూతనంగా నిర్మి స్తున్న వంద పడకల ఆసుపత్రి ఇండోర్ స్టేడియం మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులతో పాటు మడుపల్లి గ్రామంలో డంపింగ్ యార్డ్‌కు అనుసంధానం గా నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్డు పనులను పరిశీలిం చారు. ఇండోర్ స్టేడియం పనులను పర్యవేక్షిం చిన కలెక్టర్ పనుల జాప్యంపై కాంట్రాక్టర్ను వివరణ అడిగారు. రూ.2 కోట్ల 65 లక్షలతో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను ఉడెన్ వర్క్, ఫ్లోరింగ్ మ్యాట్ పనులను పరిశీలిం చారు. స్టోర్ రూమ్, బాలికల, బాలుర టాయిలె ట్ బ్లాకులు, ఆఫీస్ గది నిర్మాణం జరుగుతున పనులు సెప్టెంబర్ నెల 15వ తేదీ లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.
అనంతరం 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులు పూర్తయినట్లు, ప్లాస్టింగ్ పనులు చేపట్టాలన్నారు. సమావేశ గది నిర్మాణానికి ప్రణాళిక చేయాలన్నారు.

పర్యటనలో మధిర మున్సిపల్ పరిధిలో యానిమల్ భర్త్ కంట్రోల్ సెంటర్‌ను, 4వ వార్డు అంబేద్కర్ ఆడిటోరియం, 13వ వార్డు పాత డంపింగ్ యార్డ్, మడుపల్లి సి.సిరోడ్స్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థిని, మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీలం విద్యాలత కలెక్టర్‌కు రక్షాబంధన్ సందర్భంగా రఖీ కట్టారు. అనంతరం ఎర్రుపాలెం మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బిసి బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థినిలతో కలెక్టర్ ముచ్చటించారు. విద్యాబోధన సరళి, ర్యాంకుల లక్ష సాధన వివరాలను తెలుసుకున్నారు. వారితో కలిసి బోజనం చేశారు. విద్యార్థినిలు కలెక్టర్‌కు రక్షాబంధన్ చేశారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక. లత, వైస్ చైర్మన్ విద్యాలత, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా?బి.వెంకటేశ్వర్లు, డాక్టర్ రవికుమార్, మున్సిపల్ కమీషనర్ రమాదేవి, డి.ఎస్.డి.ఓ సునీల్ రెడ్డి, తహశీల్దారు వెంకటేశ్వరరావు, ఎం.పి.డిఓ శిలారు, పి.ఆర్. ఇ.ఇ కె.వి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# హస్తం గూటికి తుమ్మల

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయవేత్త, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరలో కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. ఇందుకు సంబంధించిన రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. గత ఐదు రోజులుగా తన స్వగ్రామం గండుగులపల్లి లో ఉన్న తుమ్మల హైద్రాబాద్ చేరుకున్నారు. గురువారం హైద్రాబాద్ లోని తుమ్మల నివాసంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లు రవి, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి తుమ్మలను కలిసి కాంగ్రెసులోకి రావాలని ఆహ్వానించారు. తుమ్మల కాంగ్రెస్ నేతలకు శాలువా కప్పి ఆహ్వానించారు. వారితో చర్చించారు. అన్ని అనుకూలిస్తే సెప్టెంబర్ నెల మొదటి వారంలో లేదా రెండవవారం మొదట్లో రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ చేరడం దాదాపు ఖరారు అయింది. మొదట తుమ్మల కాంగ్రెస్ లోనే ఉన్నారు. జలగం వెంగళరావు, ప్రసాద్ రావు ల తరుపున ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొన్నారు .టీడీపీ ఆవిర్భావం అనంతరం ఎన్టీఆర్ పిలుపు మేరకు ఆయన కాంగ్రెస్ ను వీడి టీడీపీలో చేరారు. టీడీపీ లో సుదీర్ఘకాలం పాటు కీలక నేతగా ఎన్టీఆర్, చంద్రబాబు ప్రభుత్వాలలో మంత్రిగా వివిధ శాఖలు నిర్వహించారు.

ఆయన కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ఇటీవల ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో తుమ్మల పేరు లేదు. దాంతో తన సత్తా నిరూపించుకునేందుకు ఆయన వందలాది కార్లతో హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బీఆర్ యస్ జెండా ఒక్కటి కూడా కనిపించలేదు. పైగా కాంగ్రెస్ జెండా దర్శనమిచ్చింది ‘‘%అప్పుడే ఆయన బీఆర్ యస్ కు గుడ్ బై చెప్పినట్లు అయింది. బీఆర్ యస్ నేతలు కల్సి ఆయనను బుజ్జగించే ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. బీఆర్ యస్ కు కేసీఆర్ కు దగ్గరగా ఉంది పార్టీ గీత దాతకున ఉన్న తనను అవమానించడం పట్ల తుమ్మలతోపాటు ఆయన అనుయాయిలు రగిలి పోతున్నారు‘‘

ఈ నేపథ్యంలో, నేడు ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తుమ్మల నాగశ్వరరావును కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మల్లు రవి కలిశారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా తుమ్మలను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మల నుంచి సానుకూల స్పందన వచ్చినట్టు తెలుస్తోంది. అన్నీ అనుకూలిస్తే సెప్టెంబరు రెండో వారంలో రాహుల్ గాంధీ సమక్షంలో తుమ్మల కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలున్నాయి. సెప్టెంబర్ 6 లేదా 9 తేదీల్లో రాహుల్ సమక్షంలో తుమ్మల పార్టీలో చేరే అవకాశం ఉంది‘‘% ఇప్పటికే పొంగులేటి బీఆర్ యస్ కు బై చెప్పి కాంగ్రెస్ కు జై కొట్టిన నేపథ్యంలో తుమ్మల కాంగ్రెస్ చేరిక బీఆర్ యస్ కు పెద్ద మైనస్ గా మారే అవకాశం ఉంది.

## క్రీడా దినోత్సవం సందర్భంగా సన్మానం

ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్

ఖమ్మం క్రికెట్ నిర్వహణలో అత్యంత సీనియర్ సర్దార్ పటేల్ స్టేడియం నెట్స్ నిర్వహకులు మహిళ 20 ఉమెన్ క్రికెట్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ మతిన్ ని నిన్న జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ పివి గౌతమ్ ఘనంగా సత్కరించారు గత 32 సంవత్సరాలుగా క్రికెట్ కి ఎనలేని సేవలు చేసి రంజీ క్రీడాకారులనుంచి అంతర్జాతీయ క్రీడాకారులను ఖమ్మం ని కి పట్టణానికి పరిచయం చేసిన వ్యక్తిగా మహమ్మద్ మతిన్ పేరుగాంచారు క్రికెట్ అంటేనే మతిన్ అంటేనే క్రికెట్ అనే ఒక నానుడి ఈ ఖమ్మం పట్టణంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక పదంగా చాలా కాలం విన్నాం ఆ యొక్క చేసిన సత్ఫలితాలు అంతర్జాతీయ మహిళా టి20 క్రికెట్ టోర్నమెంట్లను గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తూ మరియు గత సంవత్సరం జరిగిన పురుషుల టి20 కూడా మ్యాచ్ లను నిర్వహించి అంతర్జాతీయ ప్రమాణాలు గల క్రికెటర్లన్నీ ఖమ్మం నీ కి పరిచయం చేసిన మతిన్ కి అరుదైన గౌరవం దక్కింది. ఖమ్మం జిల్లాలో ఎన్నో చోట్ల క్రికెట్ నెట్స్ ద్వారా క్రికెట్ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తూ ఇన్నాళ్లుగా చేసిన సేవకి నిన్న జరిగిన జాతీయ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఉత్తమ సేవ లని కొనియారు రాష్ట్ర మంత్రివర్యులు మరియు జిల్లా కలెక్టర్ , సుడ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, ఇతర పెద్దలు మొహ్మద్ మతిన్ సన్మానించారు.



# పండుగలా బిలీఫ్ హాస్పిటల్స్ ఎండి రమాజ్యోతి పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఉత్తమ మహిళా పారిశ్రామిక వేత్త అవార్డు గ్రహీత, దక్షిణ భారత దేశంలో అగ్రశ్రేణి హాస్పిటల్స్‌గా గుర్తింపు పొందిన బిలీఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ రమాజ్యోతి పుట్టినరోజు వేడుకలు గురువారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని పలు అనాధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తలసీమియా చిన్నారులకు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తొలుత బిలీఫ్ హాస్పిటల్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో తన పుట్టినరోజు సందర్భంగా రమాజ్యోతి కేక్ కట్ చేసిన అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, వివిధ రంగాలకు చెందిన వారికి, బిలీఫ్ హాస్పిటల్ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఖమ్మం గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అశ్రిఫ్, ఏఈఓ సిరిన్మయి, సర్పంచ్ సురేష్, మహమ్మద్ హుస్సేన్, నాగరాజు, వాసు, సాయి, మోహన్, రూపేష్, భారత్, బిలీప్ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా రక్షాబంధన్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం రక్షాబందన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు తమ తోటి, తరగతి విద్యార్థులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. తమ సోదరుల ముంజేతికి రాఖీలు కట్టి సోదరీమణులు తమ అనుబంధాన్ని చాటారు.రక్షబంధన్ ఉత్సవంతో పాఠశాలలో ఆనందోత్సవాలు వెల్లివిరిసాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ సోదరప్రేమకు రాఖీలు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. పురాణాల కాలం నుంచి రక్షాబంధన్ కు ప్రముఖ స్థానం ఉందన్నారు. ప్రతి ఇంట్లో సోదరీ సోదరుల దృడమైన విశ్వాసానికి అనుబంధానికి రక్షాబంధన్ వేడకలు అందరిలో ఉత్సాహాన్ని నింపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# న్యూవిజన్‌లో రాఖీ వేడుకలు

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

అన్నాదమ్ములు–అక్కాచెల్లెళ్ళకు మధ్యప్రేమనురాగాలకు ప్రతీకైన రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ యం.డి. అబాద్ అలీ తెలిపారు. సోదర, సోదరీమణుల బంధం పఠిష్టంగా ఉండాలని తెలియజేసే రాఖీ పండుగ గురించి విద్యార్థులకు వివరిస్తూ....భారతీయ సంప్రదాయం ప్రకారం ఇంటి ఆడపడుచు శక్తి స్వరూపిని అని, శక్తి గల సోదరి చేత రక్షాబంధనం కట్టించుకుంటే అరిష్టాలన్నీ తొలగి, దేవతలందరి అనుగ్రహం ఏర్పడుతుందని తెలిపారు. అంతేకాక, ఐక్యతకు, ఆత్మీయతకు ఈ పర్వదినం ప్రతీకగ నిలుస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాలలోని బాలికలు తమ సోదరులకు రాఖీ కట్టి మిఠాయిలు అందించారు. సాంఘీక శాస్త్ర విభాగం ఉపాధ్యాయినిలు స్వంతంగా తయారు చేసిన రాఖీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో న్యూవిజన్ విద్యా సంస్థల ఛైర్మన్ శ్రీ సి. హెచ్.జి.కె.ప్రసాద్, ప్రిన్సిపాల్ యం.డి. అబాద్ అలీ, అకడమిక్ డైరెక్టర్ శ్రీ. కార్తీక్, ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.











# కాంగ్రెస్ బలోపేతానికి కలసికట్టుగా పనిచేద్దాం

- అదే నాకు పాలేరు ఆడబిడ్డగా రక్షాబంధన్ కానుక
- పాలేరులో జరిగిన రక్షా బంధన్ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి..

వనం నాగయ్య, కెరటం న్యూస్

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరులోని రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాక్షబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, గురువారం ఉదయం ని యోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల నాయకులు పాలే రులోని శ్రీమతి మాధవీ రెడ్డి క్యాంపు కర్యాలయానికి చేరుకొని రామసహాయం మాధవీ రెడ్డితో రాఖీలు కట్టించుకొని శుభాకాంక్షలు తెలిపారు, పాలేరు ఆడబిడ్డగా పార్టీ బలోపేతనికి అహర్నిశలు పాటు పడుతున్న రామసహాయం మాధవీ రెడ్డి గారికి అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు అనంతరం ముఖ్యనాయకులు కార్యకర్తల తో కలిసి రామసహాయం మాధవీ రెడ్డి రాక్షబందన్ కేక్ ను కట్ చేశారు, ఈ సందర్భంగా రామసహాయం మాధవీ రెడ్డి రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్న నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను చేవెళ్ల ఎస్సీ, ఎస్టి డిక్లరేషన్ ను గడప గడప కు తీసుకువెళ్లి పార్టీని గెలిపించటమే పాలేరు నియోజకవర్గ ఆడబిడ్డగా నాకు మీరు ఇచ్చే రక్షాబంధన్ కానుకా అన్నారు, అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హఫీజుద్దీన్ నివాసానికి వెళ్లి ర్యాకీ కట్టి వారి ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నాయకులకు ర్యాకీలు కట్టి వారి ఆశీర్వాదం పొందారు, పాలేరు లో జరిగిన రక్షా బంధన్ వేడుకల్లో పాలేరు ఎంపీటీసీ శీలం నాగమణి లచ్చయ్య, నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ దేగల మలుసూరు, గోరీల పాడు మాజీ సర్పంచ్ గుగులోత్ బాబు నాయక్, చౌటపల్లి మాజీ సర్పంచ్ గాజుల పిచ్చయ్య, రామకృష్ణ, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసరావు, కొవ్వూరి వెంకట్ రెడ్డి, అద్దంకి కోటయ్య చారి,రాసాల గురవయ్య, ఎల్లావుల లింగయ్య, అద్దంకి చంద్రయ్య చారి, అద్దంకి శ్రీధర్ చారీ, చౌటపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ, ఉపేందర్, మహమూద్, యువజన కాంగ్రెస్ నాయకుడు తైదల వీరస్వామీ, భూక్యా సుమన్, శివ,దాసరి రామయ్య వల్లెపు రామయ్య, నాయకన్‌గూడెంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముదిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు గడ్డం గంగయ్య, బాల్నే శ్రీశైలం, నిమ్మరబోయిన సంతోష్, సింగం శంకర్, సింగం రమేష్ సాయి శివ బిక్సమ్ తిరమలాయపాలెం మండలం లో జరిగిన రక్షా బంధన్ వేడుకల్లో జిల్లా ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్, సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు శామకూరి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల ఛైర్మెన్ బాజా సత్యనారాయణ, రావురి యాకయ్య, మండల కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ వీరన్న, మండల కాంగ్రెస్ నాయకుడు గుండా రఘురామ్ రెడ్డి,నిజాం, ఖాదర్, భద్రయ్య, అబ్దుల్ కలాం, మట్టపల్లి చంద్రారెడ్డి,ఇతర మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు, కూసుమంచిలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో జిల్లా సెల్ నాయకుడు కనకం మైసయ్య, లోక్యా తండ సీనియర్ నాయకులు రాజు, ధర్మ తండ నాయకులు వాడిత్యా చందు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు శంసుద్దీన్ ఇతర మండల నాయకులు పాల్గొన్నారు,



## శాంతి నిలయంలో ఘనంగా రాఖీ వేడుకలు

వైరా, కెరటం న్యూస్

మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మానసిక దివ్యంగా బాలికలతో రాఖీలు కట్టించి వారికి ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కల్పించారు. అనంతరం అరటి పండ్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అన్నా-చెల్లెళ్ళు, అక్కా-తమ్ముళ్ళ అనుబంధాలకు, అనురాగాలకు, ఆప్యాయతలను ప్రతీక అయిన రాఖీ పండుగను మానసిక దివ్యాంగుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ పండుగలను అనాథలు, దివ్యాంగుల మధ్య జరుపుకోవడం వలన వారు కూడా ఆనందంగా జీవిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టసుఖాలు ఉంటాయని వాటిని అధిగమించి సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, సభ్యులు గుడిమెట్ల వెంకట రోషన్, సిలివేరు రామకృష్ణ, సిలివేరు హనుమంతు, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ, మరియా, ప్రేమ, మేరి, రోసాలియా, కుమారి, విద్యార్థులు సోను, కావ్య, నాగమణి, మేఘన, అంబిక, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందాళకు సన్మానం

- రూ.125 కోట్ల అంతర్గత సిసి రోడ్లు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

పాలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం సుమారు 125 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ తీసుకొచ్చిన శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డిని సన్మానించారు. పాలేరు నియోజకవర్గం ప్రజల తరుపున ప్రజా ప్రతినిధులు డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జడ్పీటిసి వరప్రసాద్, రూరల్ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ నెలకొండపల్లి అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య గురువారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని కలిసి శాలువాలతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కందాళ ఉపేందర్ రెడ్డి గారి పై నమ్మకంతో ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రకటించినందుకు పాలేరు నియోజవర్గ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రికి పాలేరు నియోజకవర్గం ప్రజల తరుపున కానుకగా ఇస్తామని చెప్పారు.



## స్టేడియంలో వాకర్స్‌కు అనుమతి లేదు

ఖమ్మం బ్యూరో, ఆగస్టు 31, కెరటం న్యూస్

సర్దార్ పటేల్ స్టేడియం, ఎస్ అర్ అండ్ బీజీ ఎన్ ఆర్ కళాశాల గ్రౌండ్లో నేటి నుండి (శుక్రవారం) అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ చేపట్టనున్నందున వాకర్స్, క్రీడాకారులకు స్టేడియంలో అనుమతి ఉండదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీకి సంబంధించి శారీరక సామర్థ్య పరీక్షలు సర్దార్ పటేల్ స్టేడియంలో చేపట్టనున్నందున రోజూవారి వాకర్స్, క్రీడాకారులు, ఇతరులకు ఈ నెల 8 వరకు ప్రవేశం లేదని ఆయన అన్నారు. అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ లో హాజరయ్యే అభ్యర్థులు మినహా ఎవరికి స్టేడియంలోకి అనుమతి ఉండదని, దీనిని గమనించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రేపు, ఎల్లుండి స్పెషల్ క్యాంపెయిన్



ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

సెప్టెంబర్ 2,3 వ తేదీలు శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపెన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, బూత్ లెవల్ అధికారులు, సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, ఓటరుగా పేరు ఉందా లేదో చూసుకోవడం, లేకుంటే వెంటనే నమోదు చేసుకోవడం, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, 1 అక్టోబర్ కటాఫ్ తేదీ అని, ఆ రోజుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. రాజకీయ పార్టీలు తమ తమ బూత్ లెవల్ ఏజెంట్/బాధ్యుల జాబితా సమర్పించాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్/బాధ్యులతో బూత్ లెవల్ అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళతారన్నారు. పెరిగిన పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవల్ అధికారులను కేటాయించడం జరిగిందని అట్టి జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇవ్వడం జరిగిందన్నారు. జవనరి,2023 నుండి జుల్కె వరకు ఓటరుగా నమోద్కెన వారికి ఎపిక్ కార్డు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమల రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జివిఎస్ఆర్పి. విద్యాసాగర్, సిపిఐ(యం) పార్టీ ప్రతినిధి పొన్నం వెంకటేశ్వర రావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నల్లమల సత్యంబాబు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి లింగబోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిది కె. కరుణాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే సండ్రకు రాఖీకట్టిన అంగన్వాడీ టీచర్లు

సత్తుపల్లి, కెరటం న్యూస్

అంగన్ వాడి టీచర్లకు పదవి విరమణ వయస్సును 65 ఏండ్లకు పెంచుతూ, రిటైర్ సర్వీస్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రూ.లక్ష, సహాయకులకు రూ.50 వేలు అందించటం, మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీల కు అప్‌గ్రేడ్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంగన్వాడీ టీచర్లు ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలిపి, వారి సమస్యలను శాసనసభలో ప్రస్తావించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారిని క్యాంపు కార్యాలయంలో కలిసి వారికి రాఖీ కట్టి ధన్యవాదాలు తెలిపారు. వీఓఏలకు గౌరవ వేతనం పెంచుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిర్ణయం పట్ల సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. రూ.3900 నుంచి రూ.5 వేలకు వేతనం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఆనందనీయ విషయం అన్నారు. అదనపు సాయం రూ.3 వేలతో కలిసి మొత్తంగా నెలకు వీఓఏలు రూ.8 వేలు అందుకోను న్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మోటపూతుల కృష్ణకుమారి, పాణ్యం జయలక్ష్మి, స్వరూప రాణి, విజయ ఉషారాణి , బండి రజిని, సామ్రాజ్యం, బి విజయమ్మ ఉన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఖమ్మం స్థానిక రామాలయం లో ( ప్రభాస్ టాకీస్ రోడ్డు ) నందు నిర్వహించారు . దేవాలయ ప్రధాన అర్చకులచే మార్కండేయ స్వామి కి పూజ చేశారు . తర్వాత శ్రీ గాయత్రీ దేవి వేద మంత్రోచ్ఛారణతో నూతన జంధ్యాలను పురుషులు స్వీకరించారు . తర్వాత మహిళలచే రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఇందులో భాగంగా మహిళలకి బ్లౌజ్ పీస్ లు , పురుషులకు కండువాలు పంచారు . ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ( ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షులు 24 డివిజన్ కార్పొరేటర్ ) కమర్తపు మురళి %దీ.ూ.ాాదీ% పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమర్తపు మురళి మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని , కుల బంధువులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు చాలా సంతోషంగా ఉందని , ఇలా కుల బంధాలు అందరూ ఒక చోట చేరి ఈ కార్యక్రమాన్ని చేసుకోవడం వల్ల భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను తెలియపరచి కొనసాగించిన వాళ్లమవుతామని అన్నారు . ఇలాగే మనందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని కోరారు . తర్వాత తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పెండెం జనార్దన్ , ప్రధాన కార్యదర్శి బండారు శ్రీనివాస్ , యువజన విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ , ప్రధాన కార్యదర్శి చందా వీరభద్రం , జిల్లా ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ , ఖమ్మం నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు పారుపల్లి సత్యనారాయణ , విశ్రాంత విద్య ఉద్యోగ విభాగ అధ్యక్షులు దుస్సా సత్యనారాయణ , జిల్లా కోశాధికారి గుడ్ల వీరభద్రం , గుడ్ల శీను , మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సునీత , ఇంజమూరి సంధ్యారాణి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ గెలుపు ముఖ్యం..

### పాలేరు నియోజకవర్గ నేతలతో పొంగులేటి

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్: పాలేరులో అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ గెలుపు ముఖ్యమని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్, నేల కొండపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలేరు పోటీచేయాల్సిందిగా వారు పొంగులేటిని కోరడంతో అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ గెలుపు ముఖ్యమని సూచించారు. మండల, గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని తెలిపారు. గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పాత, కొత్త కాంగ్రెస్ అనే తేడా లేకుండా అందరూ ఐక్యంగా పని చేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి , హరినాథబాబు, కళ్లెం వెంకటరెడ్డి, గోనె భుజంగ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, బోడా వెంకన్న, సుదగాని ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, లింగా శ్రీనివాసరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, నాగమణి, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, కట్టెకోల నాగర్జున, సుబ్రమణ్యం, వంగావీటి రవి, శ్రీనాథ్, జాన్ రెడ్డి, మైసయ్య, చంద్రారెడ్డి, బెల్లం వాసు, ఖాజుద్దీన్, మీసా నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

